


ఆలూరు అభ్యర్థులపై ఉత్కంఠ

ప్రజాశక్తి-ఆలూరు

అధికార పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా చిప్పగిరి జడ్‌పిటిసి విరూపాక్షి పేరును ప్రకటించింది. సిట్టింగు ఎమ్మెల్యే మంత్రి గుమ్మనూరు జయరాంకు కర్నూలు ఎంపి టికెట్ అని ప్రకటించారు. ఆతరువాత కర్నూలు మేయర్ పేరు తెరపైకి తెచ్చారు. మేయర్ మాత్రం గుమ్మనూరు జయరాంకే ఎంపి ఇస్తారని అన్నట్లు తెలిసింది. జయరాం పార్టీ మారుతారని చర్చ సాగింది. జయరాం విషయం అంతా అస్పష్టంగా మారింది. ఇప్పటివరకు ప్రకటించిందే ఫైనల్ కాదు. మళ్లీ చర్చిస్తారని అనుకుంటున్నారు. టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాత గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆమెకే టిడిపి అధిష్టానం ఇవ్వచ్చని అనుకుంటున్న తరుణంలో బిసిలకు , స్థానికులకే టికెట్ ఇవ్వాని చర్చ మొదయింది. దీంతో టిడిపి అభ్యర్థి ఎవరనేది కార్యకర్తలు ఉత్కంటగా ఎదురు చూస్తున్నారు.

ప్రస్తుతం ఆలూరు టిడిపి టికెట్ కోసం ప్రధానంగా ప్రస్తుత ఇన్‌ఛార్జి కోట్ల సుజాతమ్మ, మాజీ ఇన్‌ఛార్జి వీరబద్రగౌడ్, వైకుంఠం మల్లికార్జున చౌదరి, వైకుంఠం శివప్రసాద్, కురువ సామాజికవర్గానికి చెందిన మొలగవల్లి శశికళకృష్ణమోహన్ పోటీ పడుతున్నారు. వారివారి ప్రయత్నాలను టిడిపి అధిష్టానంతో తమ వాదనలు వినిపిస్తున్నారు. కోట్ల సుజాతమ్మ మాత్రం కార్యకర్తల సమావేశంలో ఆలూరు టికెట్ వదిలేది లేదని తెగేసి చెబుతున్నారు. గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో టిడిపి బలోపేతానికి కషి చేసిన తమ నాయకులకు కాకుండా పార్టీకి వెన్నుపోటు పొడిచిన నాయకులకు సీటు ఇస్తే ఎలా అని కోట్ల అనుచరులు మండిపడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీకి ఎవరు ఎలా ద్రోహం చేశారో అనే విషయం నియోజకవర్గంలో ఎవరిని



అడిగినా చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల్లో తమకు సీటు రాకపోతే ఆ కుటుంబానికి చెందిన వ్యక్తి వారి అనుచరులకు ఫోన్ చేసి టిడిపి అభ్యర్థికి సహకరించవద్దని చెప్పిన విషయం ఎవరు మరచిపోలేదని బాహాటంగా విమర్శిస్తున్నారు. కొన్ని టీవీ ఛానళ్లలో డోన్ ఇన్‌చార్జిగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని టిడిపి అధిష్టానం ప్రకటించిందని వార్తలొచ్చాయి. అధిష్టానం కోట్ల కుటుంబాన్ని పట్టించుకోవడం లేదనే అనుమానంతో ఇలాంటి వార్తలు సృష్టిస్తున్నారని పరిశీలకులు భావిస్తున్నారు.

వైసిపి నుంచి గెలిచి ఎపి మంత్రిపదవిలో ఉన్న గుమ్మనూరు జయరాంకు కర్నూలు పార్లమెంటు ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇస్తామని అధిష్టానం ప్రకటించింది. తీరా ఆయనను కాదని కర్నూలు మేయర్ బివై.రామయ్య పేరును ప్రకటించారు. దాంతో అప్పటి నుంచి మంత్రి జయరాం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. పార్టీ మారుతారనే చర్చ ఒకదశలో తీవ్రస్థాయిలో జరిగింది. ఇటీవల అసెంబ్లీ సమావేశాలకు రాష్ట్ర కేంద్రానికి వెళ్లినప్పుడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గుమ్మనూరు జయరాంతో మాట్లాడారని, ఎంపీకి పోటీ చేయాలని చెప్పారని, ఇప్పటి వరకు ప్రకటించినదే ఫైనల్ కాదని అన్నట్లు తెలిసింది. ఎంపి అభ్యర్థిగా ప్రకటించిన కర్నూలు మేయర్ బివై.రామయ్య ఇటీవల ఆలూరుకు వచ్చిన సందర్భంగా గుమ్మనూరు జయరాం ఎంపీకి పోటీ చేస్తారని కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు.

నియోజకవర్గంలో 1994లో అసెంబ్లీ ఎన్నికల తరువాత టిడిపి ఇప్పటి వరకు గెలిచిన చరిత్ర లేదు. మాజీ కెడిసిసి ఛైర్మెన్ వైకుంఠం శ్రీరాములు టిడిపిలో బలమైన నేతగా నియోజకవర్గంలో గెలుపు ఓటములను శాసించారు. 1994 లో ఆయన అండతోనే ఎమ్మెల్యే గా మసాలా ఈరన్న విజయం సాధించారు. గెలిచిన తరువాత ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలతో రెండు గ్రూపులుగా విడిపోయాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు టిడిపిలో వర్గపోరు, వెన్నుపోటు కారణంగా నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ ఓటమి చవి చూస్తూనే ఉంది. దాదాపు నాలుగు అసెంబ్లీ ఎన్నికలలో ఈ విధంగానే ఓటమి పాలవుతున్నారు. టిడిపి అధిష్టానం ఇప్పటికైనా టికెట్ ఎవరికనే విషయం తేల్చడంతో పాటు పార్టీ నాయకుల మధ్య సయోధ్య కుదిర్చి పార్టీ గెలుపునకు కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

మత్స్య సంపద అభివృద్ధే లక్ష్యం

- ఫిష్ ఆంధ్రాలో భాగంగా సెంటర్లు ఏర్పాటు
- పిఎంఎంఎస్‌వై కింద కోటి వరకు రుణాలు
- ప్రజాశక్తితో మత్స్య శాఖ జిల్లా అధికారి శ్యామల

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్



జిల్లాలో మత్స్య సంపద పెంచడానికి, మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించేలా, వినియోగదారులకు నాణ్యమైన, ఆరోగ్య మైన చేపలను అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మత్స్య శాఖ జిల్లా అధికారి శ్యామల తెలిపారు. కర్నూలు జిల్లాలో నీటి వనరులు అనుగుణంగా మత్స్య కారుల ఉపాధి అనుగుణంగా ఉన్నతాధి కారులు, ప్రభుత్వ నిర్ణయాల మేరకు మత్స్య సంపద పెంచేలా అన్నిరకాల చర్యలను చేపట్టామన్నారు. జిల్లాలో మత్స్య అభివృద్ధి, చర్యలు, వివిధ అంశాలపై ఆమె ప్రజాశక్తితో ముఖాముఖిగా మాట్లాడారు...

జిల్లాలో ఎన్ని చెరువులు,రిజర్వాయర్లు ఉన్నాయి. ఎక్కువగా ఏ ప్రాంతంలో మత్స్యకారులు ఉన్నారు?

అధికారి : జిల్లాలో 52 చెరువులు, 2 రిజర్వాయర్లు ఉన్నాయి. ఎక్కువగా తుంగభద్ర నదీతీర ప్రాంతంలో ఎక్కువగా మత్స్యకారులు ఉన్నారు. తీరం వెంట ఉండే ప్రాంతాల్లో చేపల పెంపకం, చేపలు పట్టడం, సంపద అభివృద్ధి చేయడం జరుగుతుంది.

మత్స్యకారులకు చేపలు పట్టడానికి ఎలాంటి సదుపాయాలు కల్పించారు. ఎంతమందికి లైసెన్స్‌లు ఉన్నాయి?

అధికారి : జిల్లాలో పురుషులకు 2149 లైసెన్స్‌లు, మహిళలకు 172 లైసెన్స్‌లు ఉన్నాయి. మత్స్యకారుల అభివృద్ధికి మత్స్య సాగు బడి ద్వారా ఎలాంటి సీడ్ వేయాలి, ఒక హెక్టార్‌లో ఎన్ని చేప పిల్లలు వేయాలి, ఎలాంటి రకాలు వేయాలి, ఏమి సైజ్‌లో వేయాలి ఇలాంటి అనేక రకాల శిక్షణను అందించి వారి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నాము. అలాగే కెసిసి (కిసాన్ క్రెడిట్ కార్డు) ద్వారా రుణ సదుపాయాన్ని అందిస్తున్నాం. రెగ్యులర్‌గా రుణాన్ని చెల్లించి తీసుకోవడం ద్వారా వారికి ఇచ్చే రుణ పరిమితి పెరుగుతుంది. చాలా మంది రుణాన్ని పొంది లబ్ధి చేకూరుతున్నారు.

ఇంకా ఎలాంటి రుణాలను అందిస్తున్నారు?

అధికారి : జిల్లాలో పిఎంఎంఎస్‌వై (ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన) ద్వారా 10 లక్షల నుండి ఒక కోటి దాకా రుణాలను అందిస్తున్నాము. జిల్లాలో కర్నూలు నగరంలో ఖానాఖజాన, సుంకేసులలో, 20 లక్షల ఖరీదుతో మద్దూర్ నగర్, వెల్దుర్తిలో, 50 లక్షల ఖరీదుతో ఎమ్మిగనూరు, నన్నూర్ టోల్ ప్లాజా (నిర్మాణ దశలో ఉంది), ఒక రూ.కోటి రుణంతో ఆదోని సంతకుడ్లూరులో నిర్మాణం చేస్తున్నాము. ఇలా ప్రతి యూనిట్‌కు ఒక ధరలో సెంటర్లను ఏర్పాటు చేసి మత్స్య అభివృద్ధికి బాటలు వేస్తున్నాము.

ఈ ఏడాది ఎన్ని చేప పిల్లలను వదిలారు. వాటి రకాలు ఏమిటి?

అధికారి : జిల్లాలో ఉండే చెరువులు, రిజర్వాయర్లలో కలిపి 20 లక్షల చేప పిల్లలు మత్స్య శాఖ ఆధ్వర్యంలో వదిలాము. అందులో ప్రధానంగా మన వాతావరణానికి నీటికి నిలబడే చేపలు మాత్రమే వదిలాము. అందులో "కట్ల, రొహు, మృగాల" ఈ మూడు రకాల చేపలను వదలడం జరిగింది. ఇవి కూడా నీటిలో వేడికి, నీటి అలలకు, తట్టుకునేల ఉండే పిల్లలను వదులుతాం.

చాలా మంది చేపలు పెంచుకునే అక్వేరియంలు కొనుగోలు చేస్తున్నారు. అలాంటివి మత్స్య శాఖ ద్వారా అందిస్తున్నారా?

అధికారి : జిల్లాలో అక్వేరియంలు జిల్లా అధికారుల కార్యాలయాల్లో 30 నుండి 40 చోట్ల పెట్టడం జరిగింది. అలాగే మామిదాలపాడు దగ్గర రంగు చేపలు, అక్వేరియంకు ఉపయోగపడే చేపల తయారీకి కొందరికి ఉపాధి పొందేలా ఒక యూనిట్‌ను ఏర్పాటు చేశాము. వారి ద్వారా పొందవచ్చు.

మత్స్య కారులకు, వినియోగదారులకు మీరు ఇచ్చే సూచనలు?

అధికారి : నాణ్యమైన ఆరోగ్యకరమైన చేపలను వినియోగదారులకు సరసమైన ధరలో అందించడంతో పాటు, మత్స్యకారుల జీవన ఆర్థికాభివృద్ధి సాధించేలా ఉండాలి. నిల్వ చేయని చేపలు చాలా ఆరోగ్యకరమైన ఆహారం అలాంటి చేపలు తినడం వల్ల అందరి జీవన ప్రమాణాలు పెరుగుతాయి. మత్స్యకారులకు ఉపాధి అందుతుంది. మత్స్య సంపదను ప్రోత్సాహం అందించేలా ప్రతి ఒక్కరు తమ వంతు కృషిని అందించాలి. మా శాఖ ద్వారా ఎలాంటి సహకారాలు అయినా మత్స్యకారులకు అందిస్తాము. వినియోగదారులకు నాణ్యమైన చేపలు అందించేలా కృషి చేస్తాము.



ఎస్ఆర్ కాలేజీని సీజ్ చేయాలి

కలెక్టరేట్ ఎదుట విద్యార్థి సంఘాల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాలనాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థి ఇర్ఫాన్ ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణం కాలేజీ యాజమాన్యమని, వెంటనే కళాశాలను సీజ్ చేసి యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం విద్యార్థి ఇర్ఫాన్ తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ మహిళా సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు రంగప్ప, అబ్దుల్లా, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్నచ షాబీర్ మహిళా సంఘం నాయకులు పట్నం రాజేశ్వరి, విజయ లక్ష్మి మాట్లాడుతూ ఇర్ఫాన్ అనే విద్యార్థి సంక్రాంతి సెలవుల ముగించుకుని కాలేజీకి వచ్చిన తర్వాత 100శాతం ఫీజు కడితేనే క్లాసుకు అనుమతి చేస్తామని పలుమార్లు క్లాస్ బయట ఉదయం 6 నుండి సాయంత్రం ఐదున్నర వరకు నిలబెట్టార న్నారు. మనస్థాపానికి గురై అందరి పిల్లల ముందు నన్ను తక్కు వగా చిత్రీకరించి నందుకు ఇర్ఫాన్ శనివారం ఉదయం నుండి క్లాస్ కు వెళ్లలేదన్నారు. కళాశాల యాజమాన్యం పట్టించు కోలేద న్నారు. ఇర్ఫాన్ ఒంటరిగా ఉండి ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడన్నారు. కనీసం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వలేదన్నారు. ఫీజుల వేధింపులేనని కాబట్టి కళాశాల యాజమాన్యాన్ని అరెస్ట్ చేసి కళాశాల గుర్తింపు రద్దుచేసి ఇర్ఫాన్ కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్, సాయిఉదయ్, నగరనాయకులు అబూబకర్, యోగి, మల్లేష్, ఎఐఎస్ఎఫ్ నాయకులు మునిస్వామి, అశోక్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్లో స్పందన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. బాధితులు నేరుగా స్పందనకు విచ్చేసి తమ సమస్యలను విన్నవించుకోవాలని కోరారు.

బ్యూటీషియన్ సర్టిఫికేట్లు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మెప్మా , అనూస్ బ్యూటీ అండ్ క్లినిక్ వారి సంయుక్త అధ్వర్యంలో స్వయం సహాయక సభ్యులకు 7 రోజుల శిక్షణను ఉచితంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కోర్స్ పూర్తి అయిన 30 మందికి సర్టిఫికెట్స్ ను ఆదివారం గౌరవ డిప్యూటీ మేయర్ శిద్దారెడ్డి రేణుక రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, మెప్మా పిడి నాగ శివలీల, టిపిఆర్ఒ, వెంకటలక్ష్మి, సిఎంఎం మురళి, టిఎంసి విజయ భారతి, సుధాకర్, సిఒలు పాల్గొన్నారు.


సర్టిఫికేట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

సిద్ధం సభకు వెళ్ళిన ఆర్‌టిసి బస్సులు...

- ఇబ్బందుల్లో ప్రయాణికులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం బహిరంగ సభకు కర్నూలు జిల్లా నుండి 223 బస్సులు వెళ్లాయి. దీనితో వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు గురి అయ్యారు. బస్టాండ్ లో బస్సుల కోసం వేచి చూసే జనం వందలాదిగా కనిపించారు. ఇదే అదునుగా చేసుకొని ఆటో డ్రైవర్లు రూ.50 నుండి రూ.100 వరకు డిమాండ్ చేస్తూ ప్రయాణికులు జోబులు ఖాళీ చేశారు. అరాకొర వచ్చిన బస్సుల కోసం ప్రజలు గుంపులు గుంపులుగా ఎగబడ్డారు. బస్సులు ఎక్కే సమయంలో జేబు దొంగల బారినపడి సెల్‌ఫోన్స్ బస్సులో పోగొట్టుకొని ప్రయాణికులు గగ్గోలు పెట్టారు. ఈ సందర్భంగా వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఆర్టీసీ బస్సులే కాకుండా ఆదివారం కావడంతోప్రైవేటు పాఠశాలల బస్సులలో కూడా సమావేశానికి జనాన్ని భారీగా తరలించారు.




టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న టిజి.భరత్

ముస్లింలకు టిడిపి అండగా ఉంటుంది : టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ముస్లింలకు అండగా తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి టిజి భరత్ అన్నారు. నగరంలోని 48వ వార్డు పరిధిలోని ప్రకాష్ నగర్ రోజా ప్రాంతంలో టిజి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ముస్లిం సోదరులను, మహిళలను, యువతను కలిసి మాట్లాడారు. ఈ ఐదేళ్లలో ముస్లింలు ఎంతో నష్టపోయారని చెప్పారు. ముస్లింలందరూ ఓటు వేసి గెలిపించిన నాయకులు ముస్లింలకు ఏమి చేయలేదని వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే ముస్లింలకు అండగా ఉండి అన్ని సంక్షేమ పథకాలు అందజేసి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లింలకు ఎంతో ఉపయోగపడే దుల్హన్ పథకానికి ఈ ప్రభుత్వం నిబంధనలు పెట్టడం వల్ల అర్హులకు అందకుండా పోయిందన్నారు. తమ ప్రభుత్వం వస్తే ముస్లింలకు తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేలా చంద్రన్న రంజాన్ కానుకను మళ్ళీ అందిస్తామన్నారు. కర్నూలులో తనను గెలిపిస్తే ముస్లింలందరికీ మంచి భవిష్యత్తు అందిస్తానని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వంలో అమలు చేసే ఉచిత ఇసుక విధానం వల్ల పనులు పెరుగుతాయని చెప్పారు. వార్డు పర్యటనకు వచ్చిన టిజి భరత్‌కు స్థానికులు సమస్యలు చెప్పుకున్నారు. తాను గెలిచాక అన్నింటినీ క్రమ పద్ధతిలో పరిష్కరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్సూర్ ఆలీఖాన్, దేవా, ముంతాజ్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో పలువురి చేరిక : కర్నూలు నగరంలోని సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు అభిమానులు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజి భరత్‌కు మద్దతు ఇచ్చి తెలుగుదేశం పార్టీలో చేరారు. మౌర్య ఇన్‌లో వారు టిడిపిలో చేరినట్లు ప్రకటించారు. టిజి భరత్ మాట్లాడుతూ మహేష్‌బాబు అభిమానులు తనకు మద్దతు ఇవ్వడం సంతోషకరమన్నారు. కుల, మతాలకు అతీతంగా హీరోలను అభిమానించినట్లే.. ప్రజాసేవ చేసే తనను కూడా కుల, మతాలకు అతీతంగా ఎన్నుకోవాలని కోరారు. సూపర్ స్టార్‌కృష్ణ, మహేష్‌బాబు అభిమానులకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. స్టార్ హీరోల సినిమా విడుదల సమయంలో రాజకీయాలు చేస్తున్నారని, టికెట్ల విషయాన్ని పూర్తిగా ఫ్యాన్స్‌కే వదిలేయాన్నారు. రాజకీయాలు చేయడం వల్ల అభిమానులు కొట్టుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. ఇక కర్నూలులో యువతకు ఉద్యోగాలు ఎంతో అవసరమన్నారు. తనను గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

'కామోత్సవదహనం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

అశ్లీలతా ప్రతిఘటన వేదిక ప్రచురించి ఈదర గోపిచంద్ సంపాదకత్వంలో వచ్చిన 'కామోత్సవ దహనం' పుస్తకాన్ని కర్నూలు జన విజ్ఞానవేదిక కార్యాలయంలో ప్రముఖ సాహితీవేత్తలు ఆవిష్కరించారు. జెవివి జాతీయనేత మహమ్మద్ మియా అధ్యక్షత వహించిన ఈ సభలో ఎపి.గ్రంథాలయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖరకల్కూరా, జెఎస్ఆర్‌కె. శర్మ మాట్లా డుతూ 36 యేళ్ల క్రితం నాటి అశ్లీల సినిమాలు-సీరయళ్ళు- తిరునాళ్ళు నృత్యాలు, టివి ప్రోగ్రాంలపై అవిశ్రాంతంగా అనేక సంఘాలతో కలసి పోరాడటం-ఆధునిక సాంఘిక సాంస్కృతిక రంగ సంస్కరణోద్యమంలో ఒక ఉజ్వల ఘట్టమని కొనియాడారు. నాడు శేషేంద్ర - మల్లాది- డా. సమరం లాంటి పాపులర్ రచయితలు కామోత్సవ్ తేనెటీగ సెక్స్ క్లినిక్ లాంటి రచనలు చేశారని, వాటిపై జరిగినపోరాటాల విజయగాథలను చరిత్ర పుస్తకాలుగా తేవడం అభినందనీయ మన్నారు. జెవివి సభ్యులు కె.శేషాద్రిరెడ్డి, గాయకుడు గుర్రపుసాల అంకయ్య, ప్రొఫెసర్ శివశంకర్, కె. యోహాన్, హైదర్, ప్రముఖ ఉపాధ్యాయ గేయ కవి గద్వాల సోమన్న, లక్ష్మయ్య, కథారచయిత హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.


కామోత్సవ దహనం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మహ్మద్‌మియ్యా, కల్కూర చంద్రశేఖర్, జెఎస్ఆర్‌కె శర్మ

సంక్షేమం అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే శ్రీ దేవి

ప్రజాశక్తి-మద్దికెర

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేసినట్లు అలాగే సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. ఆదివారం తుగ్గలిలో సింగల్ విండో అధ్యక్షులు అట్లా గోపాల్ రెడ్డి ఇంట్లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఏర్పాటుచేసిన వైసిపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రైతుల కు, పొదుపు మహిళలకు బ్యాంకులో తీసుకున్న అన్ని రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఆ తర్వాత అమలు చేయకపోవడంతో రైతులు, పొదుపు మహిళలు అప్పుల పాలై అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలు రావడంతో మరల చంద్రబాబు నాయుడు రంగురంగుల ఎన్నికల హామీలను ఇస్తున్నారని వాటిని నమ్మవద్దని ఆమె తెలిపారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి మరల జరగాలంటే మరోసారి సిఎంగా వైఎస్. జగన్మోహన్ రెడ్డిని ఎన్ను కునేందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆమె కోరారు. సింగల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి ,వైస్ ఎంపిపి మల్లికార్జున్ రెడ్డి, వైసిపి నాయకులు అట్లా బసిరెడ్డి, కడమ కుంట్ల అమర్నాథ్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, డాక్టర్ రంగారెడ్డి, నునసారాళ్ల గోపాల్ రెడ్డి, రాఘవరెడ్డి, సర్పంచి గౌరవ సలహాదారుడు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

సిద్ధం సభకు భారీగా తరలిన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి-మద్దికెర :అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన వైసిపి సిద్ధం సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. తుగ్గలి నుండి రాప్తాడు సిద్ధం సభకు తరలి వెళ్లే కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి మనువుడు చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మరోసారి సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా శ్రీదేవిలను గెలిపించుకునేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. వైసిపి పాలనలో ప్రతి గ్రామపంచాయతీలో రూ.కోటికి పైగా అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. సంక్షేమ పథకాలు కూడా ప్రతి ఇంటికి అందాయని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో కేవలం తెలుగుదేశం కార్యకర్తలకు మాత్రమే సంక్షేమ పథకాలు వచ్చేవని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలకు కూడా వారి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. అందువల్ల ప్రజలందరూ ఒకసారి ఆలోచించి జగన్మోహన్ రెడ్డిని సీఎంగా, శ్రీదేవిని ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత అందరిపై ఉన్నదన్నారు. వైసిపి మండల కన్వీనర్ జిట్టా నగేష్ యాదవ్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, సీనియర్ నాయకులు ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతన మోహన్ రెడ్డి ,జగన్నాథ్ రెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎద్దులదొడ్డి మల్లికార్జున్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నునసరాళ్ల డాక్టర్ రంగారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు వెళ్లారు.

ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

జర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం సభ కార్యక్రమం కవరేజీకి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫొటో గ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని జర్నలిస్ట్ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తీవ్రంగా ఖండించింది. జెఎసి జిల్లా కన్వీనర్ టిజి.ప్రసాద్, కో కన్వీనర్లు రామకృష్ణ, చిన్న రామాంజనేయులు, జి.సత్తార్, బత్తిన నవీన్ కుమార్, సాయికుమార్ నాయుడు, యు.సుబ్రహ్మణ్యం, పానుగంటి చంద్రయ్య, డి.చంద్రమోహన్, మధు సుధాకర్, ఖలీల్,హేమంత్, శ్రీరాములు, ఇస్మాయిల్,అశోక్ గౌడ్, కృష్ణ, సత్యం, విజయ్, రాజశేఖర్, శ్రీనివాసులు, చెన్నయ్య,సురేష్,రాజులు ఖండించారు. వత్తిలో భాగంగా వెళ్లిన వ్యక్తిని విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గపు చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని జెఎసి నాయకులు డిమాండ్ చేశారు.

నేడు జర్నలిస్టుల సమావేశం

జర్నలిస్ట్ హౌసింగ్ స్కింకు సంబంధించి స్థలసేకరణ ఎంపికపై చర్చించేందుకు జర్నలిస్టులందరు ఈనెల 19న ఉదయం 10గంటలకు కర్నూలు డిపిఆర్ఒ కార్యాలయం దగ్గరికి రావాలని కర్నూలు జిల్లా జర్నలిస్టు సంగా జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) కన్వీనర్ టిజి.ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జర్నలిస్ట్ హౌసింగ్ స్కిం కమిటీ మెంబర్లు నాగిరెడ్డి, సుబ్రహ్మణ్యం మూడు చోట్ల హౌస్ సైట్స్‌ను చూపారని, మూడు చోట్లలో జర్నలిస్టు మెజార్టీగా డంప్‌యార్డు స్థలానికే ఎక్కువ శాతం మొగ్గుచూపుతున్నారన్నారు. కనుక దీనిపై నిర్ణయం తీసుకునేందుకు డిపిఆర్ఒ కార్యాలయం దగ్గరకు రావాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి జర్నలిస్టుకు స్థలం కేటాయించాలని కోరారు. ఇతర సమాచారం కోసం ఈసెల్ నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. 9490993839, 9440712346.

పత్తికొండలో వైసిపి ప్రభుత్వం చేసిందేమి లేదు

క్రిష్ణగిరి-ప్రజాశక్తి

ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం పత్తికొండ నియోజకవర్గంలో పెద్దగా చేసిందేమి లేదని జనసేన నియోజకవర్గ, కర్నూలు జిల్లా నాయకులు విమర్శించారు. క్రిష్ణగిరి మండల పరిధిలోని ఆగవేలి గ్రామంలో క్రిష్ణగిరి మండల జనసేన పార్టీ ఇన్చార్జి బోయ పులిశేఖర్ ఆధ్వర్యంలో జనసేన జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా పత్తికొండ నియోజకవర్గం సమన్వయకర్త రాజశేఖర్, ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త రేఖ జవాజి, కర్నూల్ పట్టణ నియోజకవర్గ సమన్వయకర్త హర్షద్, క్రిష్ణగిరి మండలం టిడిపి ఇన్‌చార్జిశ్రీరాములు, క్రిష్ణగిరి మండలం తెలుగు యువత అధ్యక్షులు రఫీ, పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ముందుగా గ్రామంలో వారికి బాణసంచాతో, వాయిద్యాలతో పూలమాలలతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఊరేగింపు చేశారు. పత్తికొండ నియోజకవర్గ సమన్వయకర్త రాజశేఖర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలలు అయినా కూడా పత్తికొండ నియోజకవర్గంలో ఏ గ్రామానికి కూడా తారురోడ్లు ,సిమెంట్ రోడ్లు , తాగు,సాగునీటి వసతి కూడా కల్పించ లేదన్నారు. ఎలక్షన్లు కోడు 20 రోజులు ఉండంగా గ్రామాల్లోకి వెళ్లి తాము అభివృద్ధి పనులు చేస్తామని ప్రజలను మభ్యపెట్టడం సరికాదన్నారు.



బ్రిడ్జిపై పడ్డ గుంతలను పరిశీలించిన నాయకులు

ప్రమాదకరంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి

- ఆదోని జిల్లా సమితి

ప్రజాశక్తి - ఆదోని

ఎనిమిదేళ్లలోనే గుంతలుపడి ఆదోని కొత్త రైల్వే బ్రిడ్జి ప్రమాదరకంగా మారిందని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ విమర్శించారు. ఆదివారం ఆదోనిలోని వైఎంకె పాఠశాల వద్ద కొత్త రైల్వే ఓవర్ బ్రిడ్జిని సమితి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నూర్ అహ్మద్ మాట్లాడుతూ 2012-2016 మధ్య కాలంలో ఇద్దరు ఎమ్మెల్యేల హయాంలో నిర్మించబడిన ఈ బ్రిడ్జిని ఏ నాయకుడూ ప్రారంభోత్సవం చేయలేదంటేనే దీని నిర్మాణ నాణ్యత ఏపా టిదో సులభంగా గ్రహించవచ్చున్నారు. వీధులలో చిన్న పాటి బోర్ ట్యాంకును కూడా అట్టహాసంగా ప్రారంభించి ప్రచారం చేసుకునే నాయకులు కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ బ్రిడ్జిని ప్రారంభించకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. బ్రిడ్జి సగభా గానికి పైగా గుంతలు పడి, ఇనుప కడీలు పైకి లేచి ఈ బ్రిడ్జి వాహనదారులకు అత్యంత ప్రమాదకరంగా మారి ప్రమాదాలు జరుగుతున్నా నాయకులు, అధికారులు స్పందించకపోవటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి ఆదోని కొత్త బ్రిడ్జిని మరమ్మతులు చేసి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఈ విషయంపై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుబేరస్వామి, గౌస్, నరేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న దేశాయ్ కుటుంబం



విరాళం అందజేస్తున్న వైసిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి

ప్రజాశక్తి - కౌతాళం

మండల కేంద్రమైన కౌతాళంలో మార్చి 12 నుండి మారికమ్మ దేవి ఉత్సవాలకు రూ.6 లక్షలు విరాళం అందించి దేశాయి కుటుంబం మాట నిలబెట్టు కుంది. ఆదివారం రాత్రి మారి కుంబ దేవి ఆలయం కమిటీ సభ్యు లైన రాఘవేంద్ర రెడ్డి, పూజారి లింగన్న వీరేష్ లకు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద చారి ఆరు లక్షల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయులైన వైసిపి మండల నాయకులు, ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ దేశాయి కృష్ణ ఇచ్చిన మాట ప్రకారం ఉత్సవాలకు నగదును అందజేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు సహకారంతో ఉత్సవాలు వైభవంగా నిర్వహించా లన్నారు. శ్రీ జగద్గురు ఖాదర్ లింగ స్వామి ధర్మకర్త మున్న పాషా మాట్లాడుతూ ఈ దేవర ఉత్సవాలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండడానికి ఇలాంటి ఉత్సవాలు నిర్వహించాలన్నారు. సర్పంచ్ పాల్ దినకరన్ మాట్లాడుతూ దేవర ఉత్సవాలకు నీటి సౌకర్యం కల్పిస్తూ పారిశుధ్య పనులకు ప్రధానత ఇష్టమన్నారు. 12, 13 తేదీలలో దేవర ఉత్సవాలు,15 తేదీన ఎద్దుల బండి పోటీలు ఉంటాయని, అదే రోజు రాత్రి పాతప్ప కుంభోత్సవం నిర్వహి స్తున్నట్లు కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, మాజీ సర్పంచ్ అవతారం, వై సర్పంచి తిక్కయ్య, వైసిపి నాయకులు దాట్ల సుబ్బరాజు, వడ్డే రాముడు, అబ్దుల్ సమద్ తదితరులు పాల్గొన్నారు.

ఎడెక్స్ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆదోని



ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు

ఉన్నత విద్య ఆన్‌లైన్ కోర్సుల ఎడెక్స్ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆదోనిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాల ముసుగులో ప్రభుత్వ విద్యారంగంలో ప్రయివేటు సంస్థల జోక్యం, ఆన్లైన్ కోర్సుల విధానం తీసుకురావడం ప్రభుత్వ విద్యా రంగానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఇప్పటికే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిగ్రీ చేరే విద్యార్థుల సంఖ్య లక్ష మందికి పడిపోయిందని, నాలుగేళ్ల డిగ్రీతో డ్రాపౌట్స్ పెంచుతుందని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో డిగ్రీ కళాశాలల ఎర్పాటు చేసి, అధ్యాపకులను నియమించి డిగ్రీ విద్యను వాటి ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలి కానీ ఆన్లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ సంస్థతో ఒప్పందం మరింత ఆందోళన కలిగిస్తుందని వాపోయారు. టెక్నాలజీ ఎప్పటికీ టీచర్‌కి ప్రత్యామ్నాయం కాదని యునెస్కో విడుదల నివేదికలో వెల్లడిం చిందని అన్నారు. కోవిడ్ సమయంలోనే ఆన్లైన్ కోర్సులు వల్ల విద్యార్థికి చదువు దూరం అయిందని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఆన్లైన్ కోర్సులు తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. ఇది పూర్తిగా ప్రభుత్వ విద్యను నీరుగార్చి, ప్రైవేటు సంస్థలు ప్రోత్సహించి భవిష్యత్తులో పూర్తిగా విద్యను ఆన్లైన్ విధానంలో తీసుకుని వచ్చేందుకేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే వందల కోట్లు ముట్టచెప్పిన బైజూస్ ఒప్పందం వలన విద్యార్థులకు కొత్తగా ఒరిగిందేమీ లేదని అన్నారు. ఇదే మాదిరిగా ఎడెక్స్ కంపెనీకి కోట్ల రూపాయలు కట్టపెట్టేందుకే ఈ ఒప్పందం చేసారని ఇది అంతర్జాతీయ ప్రమాణాల అందిస్తున్నామనే ముసుగులో జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఎన్నికల్లో లబ్ధి కోసమేనని అన్నారు. వెంటనే విద్యార్థులకు నష్టం వాటిల్లేటువంటి ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆన్లైన్ కోర్సుల విధానం ఆలోచన విరమించుకోవాలని, లేని పక్షంలో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

దస్తగిరి స్వామి దర్గాలో టెంకాయల వేలం

ప్రజాశక్తి - ఆస్పరి

మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో శ్రీ దస్తగిరి స్వామి 268 ఉరుసు సందర్భంగా టెంకాయలు అమ్ముకోవడానికి ఆదివారం దర్గా పూజారులు ముని మనుమలు,కమిటీ మెంబర్లు వెంకట్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి,నర్సిరెడ్డి,వడ్ల వెంకటరామయ్య అధ్వర్యంలో వేలం నిర్వహించారు. దర్గాలో నిర్వహించిన వేలం పాటలో ఏడు మంది పాట దారులు పాల్గొనగా గుంజు పల్లి సాదిక్ బాషా 2 లక్షల రూపాయలకు వేలం పాట పాడి దక్కించుకున్నాడు. ఫిబ్రవరి 26 గంధము,27 ఉరుసు,28 జియారత్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మనోహర్ రెడ్డి,షేక్షావలి పాల్గొన్నారు.



ఆగిన బిల్లులు...

నిలిచిపోయిన పనులు



అర్ధాంతరంగా నిలిచిన గర్ల్స్ హై స్కూల్ రోడ్డు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో అభివృద్ధి పనులకు నిధుల జాప్యం ఎఫెక్ట్ చూపింది. మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు నిలిచిపోవడంతో అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు సాహసించని పరిస్థితి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కింద సుమారుగా రూ.26 కోట్లు వ్యయం గల అభివృద్ధి పనులు జరగాల్సి ఉంది. పనులు చేపట్టేందుకు ఆన్లైన్‌లో టెండర్లు పిలిచిన పనులు నిర్వహించేందుకు కాంట్రాక్టర్లు మొగ్గు చూపకపోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. జనరల్ ఫండ్ కింద వచ్చే నిధులు ద్వారా అరాకొరగా పనులు జరుగుతున్నాయి.

నిలిచిన రోడ్డు

ఆదోని పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ రోడ్డు అర్ధాంతరంగా నిలిచింది. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి గర్ల్స్ హైస్కూల్ వరకు కొత్తగా రోడ్డు నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. సుమారు కోటి రూపాయలు మంజూరైనట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నిధులతో రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. నిధులు రాకపోవడంతో కాంట్రాక్టర్ గోవర్ధన్ రెడ్డి పనులు మధ్యలోనే నిలిపివేశారు. రోడ్డు తవ్వి కంకర వేశారు. ఈ రోడ్డు గుండా రాకపోకలు సాధించేందుకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉందని వాహనదారులు చెబుతున్నారు. కంకర ఉండడం వల్ల బైకులు అదుపుతప్పి కింద పడే అవకాశం లేకపోలేదని పలువురు చెబుతున్నారు. ఆ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు.



నిలిచిన రోడ్డు

నిలిచిపోయిన పనులు పలుచోట్ల

పట్టణంలోనే క్రాంతి నగర్ ఎక్స్టెన్షన్ రాజసాభ నగర్, అమరావతి నగర్, విజయభాస్కర్ రెడ్డి నగర్, రాయ నగర్, పర్వతాపురం, శుక్రవారం పేట, వాల్మీకి నగర్, కోట వీరభద్ర స్వామి ఆలయ సమీపంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనులు జరగాల్సి ఉంది. ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపి నెలలు గడిచిన ఆమోదం కాకపోవడంతో పనులు చేపట్టలేని పరిస్థితి దాపరిచిందని పలువురు కాంట్రాక్టర్లు చెబుతున్నారు.

సాహసించి పనిచేసిన బిల్లులు రాని పరిస్థితి

ఆదోని పట్టణంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టే నెలలు గడిచిన బిల్లులు కాకపోవడంతో అప్పుల పాలయ్యామంటూ కాంట్రాక్టర్లు వాపోతు న్నారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చొరవతో పనులు చేసిన ఇంతవరకు బిల్లులు కాకపోవడం వల్ల వడ్డీలు పెరిగి ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. సుమారుగా రూ ఐదు కోట్ల పైగానే పెండింగ్ బిల్లులు రావాల్సి ఉందని చెబుతున్నారు.

రోడ్డు వేయడం మరిచారు ..

పట్టణంలోనే రాజా సాహెబ్ నగర్‌లో రోడ్డు మురుగు కాలువల నిర్మాణం కోసం రూ. 20 లక్షలు మంజూరు అయ్యాయి. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి గత ఏడాది క్రితం పూజలు చేసి పనులు ప్రారంభించారు. కాలువలు నిర్మించి రోడ్డు వేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆ కాలనీవాసులు చెబుతున్నారు. మురుగు కాలువలపై అక్క డక్కడ కల్వర్టులు నిర్మించడం వల్ల ఇళ్ల వద్దకు స్కూటర్లు వెళ్లలేని పరిస్థితి రాత్రి వేళల్లో బైకులు, ఇతర వాహనాలు రోడ్డుపైన వదలాల్సి వస్తుంది. రోడ్డు వేయాలని కాంట్రా క్టర్‌ను అడిగితే బిల్లు రాలేదని అమౌంట్ వచ్చిన తర్వాతే రోడ్డు వేస్తానని చెబుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

రికార్డు చేయని అధికారులు

టెండర్‌లో వర్కులు పొంది పనులు చేసిన రికార్డు చేయకుండా ఇంజనీరింగ్ అధికారులు సతాయిస్తున్నారని పలువురు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. బిల్లులు ప్రభుత్వం ఎప్పుడైనా విడుదల చేస్తుందన్న నమ్మకం తమకు ఉందని, చేసిన పని వివరాలు ఆన్లైన్లో చేర్పిస్తే సరిపోతుందని అడిగిన పెడచెవిన పెడుతున్నారని వాపో తున్నారు. స్వయాన ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి కలగజేసుకొని, చేసిన పనులకు సంబంధించిన వాటిని రికార్డు చేయాలని ఆదేశించిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఓవైపు బిల్లులు ఆగిపోయి, మరోవైపు చేసిన పని రికార్డు కాక తాము మానసిక ఆందోళన గురికావాల్సి వస్తుందని కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు. అధికారులు నిర్లక్ష్యం విడి జరిగిన పని వివరాలను రికార్డు చేయాలని కోరుతున్నారు. శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పురవాసులు కోరుతున్నారు.

దుద్యాల రోడ్డు బాగుపడేదెన్నడు?

- అభివృద్ధికి దూరంగా 20 ఏళ్లు..
- విద్యార్థులకు, గర్భిణులు తీవ్ర అవస్థలు
- పలుసార్లు విన్నవించినా..
పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు



గుంతలతో కంకర తెలిన రోడ్డును చూపుతున్న విద్యార్థి సంఘాల నేతలు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం దుద్యాల గ్రామానికి వేసిన రోడ్డు అస్తవ్యస్తంగా మారి 20 ఏళ్లు గడిస్తున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారు. కర్నూలు-సుంకేసుల రోడ్డులో దుద్యాల స్టేజి వద్ద నుంచి దుద్యాల గ్రామానికి సుమారు రెండున్నర కిలోమీటర్లు పొడవున 20 ఏళ్ల క్రితం రోడ్డును నిర్మించారు. కొద్ది సంవత్సరాల తర్వాత ఆ రోడ్డు అస్తవ్యస్తంగా తయారై రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. గ్రామంలో 1800 మంది జనాభా ఉండగా సుమారు 1200 మంది ఓటర్లు ఉన్నారు. గ్రామం నుంచి ఇతర గ్రామాలకు కర్నూలు, సుంకేసుల ప్రయాణించాలన్న ఈ రోడ్డు మీదుగానే ప్రజలు రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. 20 ఏళ్లుగా గ్రామంలో చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు అందరూ ఈ దారి గుండానే ప్రయాణించాల్సి ఉంది.

ప్రస్తుతం ఆ రోడ్డు అడుగడుగునా గుంతలతో, కంకర తేలి దర్శనమిస్తోంది. కొన్నిచోట్ల వ్యవసాయ పొలాల్లో నుంచి వచ్చిన నీరు మోకాళ్ళ లోతు ఆగి చిన్నపాటి వాగును తలపిస్తోంది. చెట్లు పొదలు పెరిగి రోడ్డుకు అక్కడక్కడ అడ్డంగా విస్తరిస్తున్నాయి. ఈ రోడ్డు గుండా వాహనాల్లో వెళ్లాలంటే నరకం చవిచూడాల్సి వస్తోంది. రోడ్డు నిర్మాణం సరిగా లేదన్న కారణంతో బస్సు సౌకర్యం కూడా అందుబాటులో లేకుండా పోయింది. గర్భిణులను ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. ఉదయం పూట 9 గంటలకు పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు రోడ్డు సరిగా లేని కారణంగా కాలినడకని నమ్ముకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు 7 గంటలకే తమ ప్రయాణాన్ని మొదలు పెట్టాల్సి వస్తుంది.

గ్రామంలో ఉన్న రోడ్డు సమస్యను గురించి ఇది వరకే డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ పలు దఫాలుగా పలువురు ప్రజాప్రతినిధులకు మండల జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు అనేకమార్లు మొరపెట్టుకున్నా.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పరిస్థితి తయారయింది. ఎన్నికలకు ముందు గ్రామానికి వచ్చిన ప్రతి ప్రజా ప్రతినిధి రోడ్డు పునరుద్ధరణకు గురించి ఇచ్చిన హామీలు గాలి మూటలుగా మిగిలిపోతున్నాయి. ఇప్పటికైనా గ్రామానికి నూతన రోడ్డును నిర్మించాలని లేదంటే ఈ ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

సిద్ధం సభకు తరలిన వైసిపి శ్రేణులు



దేవనకొండ : సిద్ధం సభకు వెళ్తున్న కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు వర్గం



చిప్పగిరి నుండి సిద్ధం సభకు బస్సులో తరలి వెలుతున్న వైసీపీ శ్రేణులు

ప్రజాశక్తి - విలేకరులు

దేవనకొండ : అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం సభకు దేవనకొండ మండలం నుండి 17 బస్సుల్లో వైసిపి నేతలు ఆదివారం తరలి వెళ్లారు. మండల వైసిపి కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, జేసీసీ కన్వీనర్ రాజారెడ్డి, మండల వైసీపీ నాయకులు దివాకర్ నాయుడు, హర్షవర్ధన్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, నిజాలురెడ్డి, నారాయణరెడ్డి, ఎంపిటిసి తపాల శ్రీనివాస నాయుడు, సచివాలయ కన్వీనర్లు కొత్తపేట బాబు, పాలకుర్తి ప్రతాప్, కుంకనూర్ మల్లికార్జున్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

ఆస్పరి : సిద్ధం బహిరంగ సభకు ఆస్పరి మండలం నుంచి 17 బస్సులలో వైసీపీ మండల కన్వీనర్ పెద్దయ్య,కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటి చైర్మన్ గోవర్ధన, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు,కో-కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బసవరాజు ఆధ్వర్యంలో భారీగా వైసీపీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించు కోవడమే తమ ధ్యేయమని,ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల పనిచేసి వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు రావడానికి కంకణం కట్టుకొని ఉన్నామన్నారు. ఏదేమైనప్ప టికీ ప్రభు త్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తాయ ని ధీమ వ్యక్తం చేశారు.

కౌతాళం : రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభకు కౌతాళం మండలం నుండి వైసిపి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహల్లాద చారి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి బస్సుల ద్వారా తరలి వెళ్లారు. కౌతాళంలో వైసిపి నాయకులు వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి సర్పంచ్ పాల్ దినకరన్, మాజీ సర్పంచ్ అవతారం, చౌదరి బసవరాజ్, వడ్డే రాముడు వడ్డే రాముడు అబ్దుల్ సమద్, రౌడూర్ పాండు రంగారెడ్డి, నది చాగి రామన్న గౌడ్, హల్వి నుండి వైసిపి నాయకులు చెన్నప్ప, బసవ ప్రభు, దర్గా సాదిక్, సిద్ధన్న గౌడ్, వల్లూరు మరిగౌడ్, గుడి కంబాలి సర్పంచ్ సిద్దేశ్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు..

చిప్పగిరి : రాప్తాడులో నిర్వహించిన సిద్ధం సభకు వైసిపి నేతలు చిప్పగిరి మండలంలోని నేమకల్లు, సంఘాల నుండి సర్పంచ్ ప్రేమ్ కుమార్, ఎంపీటీసీలు సుంకన్న, భీమ లింగ సచివాలయ సారధి సత్తిరెడ్డి ఆధ్వ ర్యంలో రెండు బస్సులులో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సందేశమును మా కల్లారా చూడాలని ఆత్రుతతో ఆయన మీద ఉన్న అభిమానంతో వెళుతున్నామని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి పార్టీ అభివృద్ధికి మా నియోజకవర్గ అభ్యర్థిని గెలిపించుకోవడానికి సాయి శక్తుల కృషి చేస్తామని అన్నారు. వైసిపి నాయకులు సింగారి సీనప్ప, వీరేష్, మహేష్, ఎర్రి స్వామి, లక్ష్మన్న, చరణ్, రంగస్వామి, నెట్టికల్లు, ఆనందు, వెంకటేష్, ఈరన్న, రామాంజ నేయులు, సుంకన్న, వీరభద్రి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆస్పరి : సిద్ధం సభకు వెళ్తున్న వైసిపి నాయకులు



కౌతాళం : సిద్ధం సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

రేపటి నుండి గుండ్లకొండలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని గుండ్లకొండ గ్రామంలో సీతారాముల, ఆంజనేయ, వీరభద్ర స్వామి, శివాలయ, సుంకుల పరమేశ్వరి దేవాలయాల్లో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్య క్రమాల సందర్భంగా ఈనెల 20వ తేదీ నుండి 21వ తేదీ వరకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, నిర్వాహకులు ఆదివారం విలేకరులకు తెలి పారు. ఈ పోటీల్లో పాల్గొనే జట్లు రూ 500 ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. గెలుపొందిన జట్లకు 1,2,3,4,5,6 బహుమతులు కింద రూ. 40000, రూ.30, 000, రూ.20000, రూ.10000, రూ.5000, రూ.3000 అందించనున్నట్లు తెలి పారు. వివరాలకు 9381068826, 6302871896, 7013248469 అను సెల్ నెంబర్లు సంప్రదించాలన్నారు.

రమణీయం.. సిద్దేశ్వరుని రథోత్సవం

ప్రజాశక్తి- హోళగుంద

శ్రీ సిద్దేశ్వరుని రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా రమణీయంగా సాగింది. సాయంత్రం ఏడు గంటల 20 నిమిషాలకు రథోత్సవం ప్రారంభం కాగా రథోత్సవం ముందర కోలా ఆటలు, బీరప్ప, డోలు రథోత్సవాన్ని తిలకిం చడానికి వచ్చిన భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు అరటి పళ్ళు ఆకులు రథం పైకి విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఎదురు బసవన్న గుడి వరకు వెళ్లి తిరిగి ఎదవ స్థానానికి చేరుకోవడంతో రథోత్సవ కార్యక్రమం ముగిసింది. ప్రతి సంవత్సరం రాజ పంపన గౌడ్ వంశికులు తమ సొంత ఖర్చులతో భక్తులతో కలిసి ఈ జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తారు. వారం రోజులు జరిగే కార్య క్రమాలన్ని ంటిని మండల ప్రజలే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి తిలకిస్తారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



అశేష జనం మధ్యంలో రథం లాగుతున్న భక్తులు





నిరసన చేపడుతున్న ఆర్ఎఆర్ఎస్ కాంట్రాక్టు కార్మికులు

విస్తృత ప్రచారంలో టిడిపి, వైసిపి



ఆసక్తిగొలిపే బనగానపల్లె రాజకీయం

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గంలోని చోటామోటా నాయకులు వైసిపి నుండి టిడిపిలోకి, టిడిపిలో నుండి వైసిపిలోకి చేరుతుండడంతో రోజురోజుకు రాజకీయాలు ఆసక్తికంగా మారుతున్నాయి. అధికార ప్రతిపక్షాలు పార్టీల నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం, ప్రారంభోత్సవాల పేరుతో పర్యటిస్తూ వైసిపి పాలనలో ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. చేసిన అభివద్ధిని వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపి ఫ్యాన్ గుర్తు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పేరుతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటిస్తూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రజా వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని వివరిస్తూ టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా బనగానపల్లెలో ఇరు పార్టీల నాయకులు పోటాపోటీగా ప్రచారాల నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ రాకముందే ఎన్నికల వాతావరణం వచ్చింది. ఇరు పార్టీల టికెట్లు దాదాపు ఖరారు అయ్యారు. బనగానపల్లె నియోజకవర్గంలో 5 మండలాలు ఉన్నాయి. బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల సంజామల, కోవెలకుంట్ల, ఒక్కో మండలంలో ఒక్కో నాయకుడు మండలాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. బనగానపల్లె మండలం మొదటి నుండి తెలుగుదేశం పార్టీకి పెట్టని కోట. మండలంలో గుండం కుటుంబం, పిఆర్ కుటుంబం కొన్ని గ్రామాలను ప్రభావితం చేస్తారు. వారు వైసిపి పార్టీలో ఉంటూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గెలుపునకు కృషి చేస్తున్నారు. అంబాల కుటుంబానికి పలుకూరు ఇతర గ్రామాలలో పట్టు ఉంది. వారు టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. అవుకు మండలంలో చల్లా కుటుంబం, కాటసాని ,బిజ్జం పక్కిరారెడ్డి, కాట్రెడ్డి సామాజికి తరగతి మండలాన్ని ప్రభావితం చేస్తాయి. చల్లా కుటుంబంలో చల్లా రామకృష్ణారెడ్డి, చల్లా భగీరథ రెడ్డి మృతి చెందడం వైసిపికి తీరని లోటు. చల్లా కుటుంబంలో విభేదాలు వైసిపిని కలవరపరుస్తున్నాయి. కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి గత ఎన్నికల్లో వైసిపికి మద్దతు ఇచ్చారు. ప్రస్తుతం టిడిపిలో కొనసాగుతున్నారు. మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారథి రెడ్డి గత ఎన్నికల్లో వైసిపికి మద్దతు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇస్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. టిడిపి నాయకులు కార్యకర్తలు నంద్యాల పార్లమెంటు అభ్యర్థిగా విద్యం పార్థరెడ్డి పోటీ చేస్తారని ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలో కొన్ని గ్రామాలను ప్రభావితం చేసే పక్కీరారెడ్డి టిడిపిలో కొనసాగుతున్నారు. కొలిమిగుండ్ల మండలాన్ని తీవ్ర ప్రభావం చేసి గత ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషి చేసిన పెద్దాయన ఎర్రబోతుల వెంకటరెడ్డి మృతి వైసిపికి తీరని లోటు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెద్దాయన లేని లోటును కొంతవరకు తీరుస్తున్నా అంత ప్రభావాన్ని చూపలేరని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గత ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గెలవడానికి ప్రధాన కారణం అవుకు, కొలిమిగుండ్ల మండలాలే. కొన్ని మూల మండలంలో గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీకి నాయకులు ఉన్న మండలాన్ని ప్రభావితం చేసే నాయకులు లేరు. సంజామల మండలంలో పెండేకంటి కుటుంబానికి పట్టు ఉంది. గత ఎన్నికల్లో పేండే కంటి కుటుంబానికి చెందిన పెండేకంటి కిరణ్ కుమార్ గత ఎన్నికల్లో టిడిపి పార్టీకి మద్దతు ఇచ్చారు. ఎన్నికల అనంతరం వైసిపిలో చేరారు. ప్రస్తుతం వైసిపి కార్యక్రమాలకు కూడా దూరంగా ఉన్నారు. కోవెలకుంట్ల మండలంలో కర్ర, బివి, పేరా కుటుంబాలు రాజకీయాలను ప్రభావితం చేస్తాయి. కర్ర కుటుంబం మొదటి నుండి వైసిపిలో కొనసాగుతున్నారు. బివి కుటుంబంలో బివి ప్రసాద్ రెడ్డి టిడిపిలో, బివి నాగార్జున రెడ్డి వైసిపిలో ఉన్నారు. పేరా కుటుంబంలో డాక్టర్ పేర శ్రీధర్‌రెడ్డి గత ఎన్నికల్లో వైసిపికి మద్దతు ఇచ్చారు. ఇటీవల డాక్టర్ పేరా శ్రీధర్ రెడ్డి టిడిపిలో చేరారు. అన్ని మండలాల్లో వైసిపి, టిడిపి నాయకులు బలంగా ఉన్నారు. పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో రాజకీయం ఆసక్తికరంగా మారింది.

ఆర్ఎఆర్ఎస్ కాంట్రాక్టు కార్మికులను

ఆప్కాస్‌లో చేర్చాలి

రెండోరోజు కొనసాగిన నిరసన

ప్రజాశక్తి - నంద్యాల

ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్‌లో చేర్చాలని ఆర్ఎఆర్ఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు పుల్లయ్యలు డిమాండ్ చేశారు. ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మెలో భాగంగా రెండో రోజు ఆదివారం ఆర్ఎఆర్ఎస్ గేటు మూసి వేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకురాలు నాగేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎఆర్ఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు పుల్లయ్య మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులందరినీ ప్రభుత్వం వెంటనే ఆప్కాస్‌లో చేర్చాలన్నారు. ప్రమాదవశాత్తు చనిపోతే ,రూ. లక్షలు, సహజ మరణానికి రూ. 2 లక్షలు ఇవ్వాలన్నారు.ఆఫీసులో పని చేసే అటెండర్ స్వీపర్ పోస్టులు కాంట్రాక్ట్ వర్కర్స్‌కే ఇవ్వాలని, పని చేసే చోట పాము, తేలు కాటు గురైన కార్మికులకు అధికారులే బాధ్యత వహించి చూపించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి గానే వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో కార్మికులు అయ్యన్న, రమణయ్య, దివాకర్, నాగరాజు, చిన్న నరసయ్య, సుజాత, రమ్య, చిన్న వెంకటలక్ష్మి, మాధవి, జ్యోతి, పార్వతి, లీలావతి, హసీనాబాను తదితరులు పాల్గొన్నారు.

నేడు 'జగనన్నకు చెబుదాం - స్పందన'

పజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు నేడు సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి నేడు ఉదయం 9-30 గంటలకు జిల్లా అధికారులందరూ హాజరు కావాలని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏర్పాట్లు పకడ్బంధీగా చేపట్టాలి

- దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ - మహా కుంభాభిషేకం, మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో జరగనున్న మహా కుంభాభిషేకం, మహా శివరాత్రికి ముందస్తు జాగ్రత్తలతో పగడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న మహా కుంభాభిషేకం, మహా శివరాత్రి ఏర్పాట్లను కమిషనర్ దేవస్థానం అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. అనంతరం అధికారులతో జరిగిన సమీక్షాలో కమిషనర్ మాట్లాడారు. ముఖ్యంగా ఆలయ ప్రాంగణంలోని గర్భాలయ విమానాలు, ఉపాలయాల గోపురాలకు, పంచ మఠాలకు విమాన గోపురాలు, ఏర్పాటు చేసిన పరంజాలు ధృఢంగా ఉండాలన్నారు. అన్ని విభాగాల అధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కుంభాభిషేకాన్ని నిర్వహించాలని సూచించారు. కుంభాభిషేకాన్ని భక్తులు వీక్షించే విధంగా క్షేత్ర ప్రధాన కూడలిలో ఎల్ఇడి స్క్రీన్లు, టీవీ ఛానల్ ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 1 నుండి 11వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను జిల్లా యంత్రాంగం సహకారంతో విజయవంతం చేయాలన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

ముఖ్యంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్ స్థలాలు, మంచినీటి సరఫరా, క్యూలైన్ల నిర్వహణ, శివదీక్ష శివ స్వాములకు జ్యోతిర్ముడి సమర్పణ ఏర్పాట్లు, ఆరుబయలు ప్రదేశాలలో విద్యుదీకరణ, తాత్కాలిక మరుగుదొడ్లు, పాతాళ గంగన్న పుణ్య స్థానం, కేశఖండన , చక్కెర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఇఒ పెద్దిరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రామకృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ కుమార్, సిఐ ప్రసాదరావు, వైదిక కమిటీ సహాయ కార్య నిర్వహణ అధికారులు, శ్రీశైల ప్రభ ఎడిటర్ డాక్టర్ అనిల్ కుమార్, ప్రజా సంబంధాల అధికారి శ్రీనివాసరావు, భద్రత అధికారి అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో

గుండె వైద్య నిపుణుల కొరత

- పోస్టుల భర్తీకి మోక్షమెప్పుడో...?
- తీవ్ర ఇబ్బందుల్లో గుండె సంబంధిత రోగులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధులకు వైద్య సేవలు కొరవడుతున్నాయి. వైద్యులు లేక గుండె సంబంధిత వ్యాధులతో ఆసుపత్రికి వచ్చిన వారికి భరోసా ఇవ్వలేకపోతున్నారు. గుండె వైద్య నిపుణుల కొరత ఉండటంతో రోగులు ఆందోళన చెందుతున్నారు. ప్రజలలో రోజురోజుకు గుండె సంబంధిత సమస్యలు, గుండెపోటు మరణాల సంఖ్య పెరిగిపోతున్నాయి. గుండె సమస్యల వలన ప్రజలు తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు. గుండెపోటుకు వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుండి పెద్దవారు సైతం వ్యాధి బారిన పడుతన్నారు. వయసుకు సంబంధం లేకుండా గుండె వైద్య పరీక్షలు క్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఏర్పడింది. ఆసుపత్రిలో గుండె వ్యాధి సంబంధిత పరికరాలు పూర్తి స్థాయిలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్య నిపుణులు లేకపోవడంతో ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లడంతో జేబులు గుల్ల అవుతున్నాయి.. ఆరోగ్యశ్రీ ఉన్నప్పటికీ ప్రయివేట్ ఆసుపత్రులు గుండె వ్యాధితో వెళ్లిన వారికీ తక్షణ పరీక్షలు పేరుతో



ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి

నిలువు దోపడీ చేస్తున్నారు. రూ. 50 వేల నుండి రూ. 70 వేల వరకు రోగులకు ఖర్చు వస్తుంది. ఇదిలా ఉంటే ఒపికే 300 నుండి 500 రూపాయలు, మందులకు వేలల్లో ప్రైవేట్ హాస్పిటల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి వుంది. ఆసుపత్రిని అన్ని హంగులతో తీర్చిదిద్దిన ప్రభుత్వం గుండె జబ్బుల విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని, సంబంధిత వైద్యులను నియమించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. ఎమ్మెల్యే, ఎంపీ చొరవ తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలతో పాటు గుండె వైద్య నిపుణులను నియమిస్తే పేద, మధ్య తరగతి వర్గాలకు వైద్యం అందుబాటులో ఉంటుందని, గుండె వైద్య నిపుణుల పోస్టులు భర్తీ చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

గుండె వైద్య నిపుణులు ముందుకొస్తే భర్తీ చేస్తాం



సూపర్ స్పెషాలిటీలో యూరాలజీ, నెఫ్రాలజీ, న్యూరోలజీ డిపార్ట్మెంట్లలో ఇటీవలే పోస్టులు భర్తీ చేశాం. కార్డియాలజీ విభాగంలో కాంట్రాక్ట్ బేసిక్ కింద ఖాళీ ఉంది. గుండె వైద్య నిపుణులు స్పందించి ముందుకు వస్తే అధికారుల ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసి కార్డియాలజీ విభాగాన్ని ఏర్పాటు చేస్తాం.

- డాక్టర్ ప్రసాద్ రావు, నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్.

గుండె జబ్బుల విభాగాన్ని అందుబాటులోకి తేవాలి



ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె జబ్బుల విభాగంతో పాటు సంబంధిత వైద్యులను నియమించాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె జబ్బుల వైద్యులు ఉండటం వలన పేదలకు గుండె జబ్బులకు సంబంధించిన వైద్య సేవలు అందుతాయి. కాబట్టి వెంటనే ఈ విభాగాన్ని అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- పుల్ల నరసింహ, సిపిఎం నంద్యాల పట్టణ కార్యదర్శి.



అఖిల ప్రియ దంపతులను పూలమాలతో సన్మానిస్తున్న నాయకులు

టిడిపికి పెరుగుతున్న ఆదరణ : అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలో టిడిపికి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. సిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన హుస్సేన్ బాష, జాఫర్, నబి రసూల్, అల్లాబకష్, రామ చంద్రారెడ్డి, లక్ష్మి రెడ్డి, ప్రతాప్ రెడ్డి, చంద్ర, నాగన్న, పాల శంకర్, గాజుల శంకర్, వారి అనుచరులు 50 కుటుంబాలు వైసిపిని వీడి భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్‌ల సమక్షంలో ఆదివారం టిడిపిలో చేరారు. వారికి భూమా అఖిలప్రియ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు టిడిపిని గెలిపించి వైసిపి పాలనను తరిమికొట్టాలన్నారు. కార్యక్రమంలో సిరివెళ్ల మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన యువకుని కుటుంబం : ఇటీవల విజయవాడలో చంద్రబాబుని కలిసి వస్తూ గిద్దలూరు ఘాట్లో గాయపడిన ఒక యువకుడిని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కాపాడిన విషయం తెలిసిందే.. ఆమె సొంత కారులో యువకుడిని సకాలంలో హాస్పిటల్‌కి పంపించి డాక్టర్స్‌తో మాట్లాడి యువకుడి ప్రాణాలు కాపాడారు. ఆదివారం ఆ యువకుడి కుటుంబ సభ్యులు ఆళ్లగడ్డకు వచ్చి భూమా అఖిలప్రియకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

చాగలమర్రి పట్టణానికి సమీపంలోని 40వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద ఎస్సై రమణయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా విస్తత తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. కడప జిల్లా నుంచి, నంద్యాల జిల్లా వైపు వెలుతున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామన్నారు. ఎన్నికల వేళ అనుమతులు లేకుండా, ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు, బంగారం, ఇతరత్రాలను తరలిస్తే వెంటనే సీజ్ చేస్తామన్నారు. ఏదైనా అత్యవసరంగా నగదు తీసుకెళ్లాలంటే ఆధారాలు పెట్టుకుని తీసుకెళ్లాలని సూచించారు.

స్విమ్మింగ్‌తో చక్కటి ఆరోగ్యం

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్
- మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పోటీలు

ప్రజాశక్తి - డోన్

ప్రతి ఒక్కరూ రోజు స్విమ్మింగ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. ఆదివారం డోన్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్‌లో విద్యార్థులకు స్విమ్మింగ్ పోటీలు నిర్వహించారు. శ్రీ సుధా, శ్రీ అక్షర, గీతాంజలి, నారాయణ, పాతపేట జడ్పీహెచ్ఎస్ తదితర పాఠశాలలకు చెందిన 35 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో శ్రీ సుధ స్కూల్ విద్యార్థి ఏ.భరత్ ప్రథమ స్థానం, టి.జగన్ ద్వితీయ స్థానం, శ్రీ అక్షర పాఠశాల విద్యార్థి పి.విజయ్ కుమార్ తతీయ స్థానంలో నిలిచి బహుమతులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ గతంలో ఈత నేర్చుకోవడానికి బావులు, చెరువులు అధికంగా ఉండేవని, ప్రస్తుతం మారిన పరిస్థితులలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఈత నేర్చుకోవడానికి భావితరాలకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. ఈ పరిస్థితులలో స్విమ్మింగ్ పూల్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని పట్టణంలోని విద్యార్థులు, ఈత నేర్చుకోవాలనుకునే ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలని సూచించారు. డోన్ పట్టణంలో విద్యార్థులందరికీ ఈత నేర్పించాలనే ఉద్దేశంతో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్విమ్మింగ్ పూల్ నిర్మించారని తెలిపారు. తొలిసారి ఈత పోటీల నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం అందరికీ సమాచారం ఇవ్వనందున కొన్ని పాఠశాలల విద్యార్థులు మాత్రమే పాల్గొన్నారని, భవిష్యత్తులో అందరికీ సమాచారం ఇచ్చి పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఈత పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జయరాం కౌన్సిలర్లు సాదిక్, మేకల విమల, మిట్టా ఉమా మహేశ్వరి, వైసిపి నాయకులు మల్యాల శ్రీనివాసరెడ్డి, శ్రీ అక్షర పాఠశాల డైరెక్టర్ రఘురామ్, నారాయణ స్కూల్ ఏవో మోహన్ గౌడ్, పిఇటిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న చైర్మన్ సప్తశైల రాజేష్

పేట్రేగిపోతున్న క్షుద్ర మాంత్రికులు

- రుద్రవరం మండలంలో వరుసగా క్షుద్ర పూజల కలకలం
- ఆందోళన చెందుతున్న గ్రామీణ వాసులు

ప్రజాశక్తి - రుద్రవరం

నాగరికత అభివృద్ధి చెంది, చంద్రుడు, ఇతర గ్రహాలపై మానవుడు అడుగుపెడుతున్న ఈ రోజుల్లో కూడా గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలను మాత్రం ప్రజలు నమ్ముతూనే ఉన్నారు. ఒకటి కాదు రెండు కాదు.. మండలంలోని పలు గ్రామాలలో రాత్రి సమయాలలో క్షుద్ర పూజలు యధావిధిగా జరుగుతూనే ఉన్నాయి. గత పది రోజుల వ్యవధిలోనే ముత్తలూరు గ్రామంలోని పాఠశాల ఆవరణలో క్షుద్ర పూజలు జరిగాయి. 2 రోజుల క్రితం మండల కేంద్రం రుద్రవరంలోని ఓ ఇంటి ముందు క్షుద్ర పూజలు చేశారు. నేడు ఆదివారం మండలంలోని రెడ్డిపల్లె, తువ్వపల్లి గ్రామాల మధ్య ఉన్న స్మశానం సమీపంలోని రోడ్డుపై క్షుద్ర పూజలు జరిగాయి. క్షుద్ర పూజలు జరిగిన చోట నిమ్మకాయలు, పసుపు కుంకుమ, మద్యం సీసాలు, తినుబండారాలు, మల్లెపూలు, ముగ్గులు వేసి ఉన్నాయి. అర్ధరాత్రి సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రజలు సంచరించే మార్గమధ్యలో ఇలా క్షుద్ర పూజలు చేయడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రోజురోజుకు మండలంలోని కొన్ని గ్రామాలలో క్షుద్ర పూజలు జరుగుతూ ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని అవగాహన లేని వారు భయపడుతున్నారు. క్షుద్ర పూజల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, భయపడాల్సిన అవసరం లేదని, అపోహలు సృష్టించే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులకు స్థానికులు విజ్ఞప్తి చేశారు.



క్షుద్ర పూజలు చేసిన చోట పడి ఉన్న వస్తువులు

జిఒ 106ను రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - బనగానపల్లె

ట్రాన్స్‌పోర్ట్ రంగాన్ని నాశనం చేస్తున్న జీవో నెంబర్ 106-(1),(2) వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని పాండురంగ స్వామి దేవస్థానం ఆవరణంలో ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు నష్టం కలిగిస్తూ తీసుకొచ్చిన 106/1/2 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం కలిగిస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో కార్మికుల పట్ల వివక్ష వద్దని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోయినా స్వయం ఆటో కార్మికులు స్వయం ఉపాధితో జీవనోపాధి సాగిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిపై అధికారులు, ప్రజాప్రతినిధులు వారికి ప్రత్యేకమైన గౌరవం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల నాయకులు దస్తగిరి, నాగేషు, మధు, అజిబాష, ప్రసాదు, బాలుడు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

చందలూరులో పారువేట ఉత్సవాలు

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని చందలూరు గ్రామంలో ఆదివారం పారువేట పల్లకిలో కొలువుదీరిన ఉత్సవమూర్తులకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. పారువేట ఉత్సవాలలో భాగంగా గ్రామానికి చేరుకున్న జ్వాలా నరసింహస్వామి, ప్రహల్లాద వరద స్వామి ఉత్సవ మూర్తుల పారువేట పల్లకి గ్రామంలోని ఆయా తెలుపులపై కొలువుదీరగా తెలుపుల యజమానులు, భక్తులు పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తుల పారువేట పల్లకి సందర్భంగా గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

వైసిపికి పతనం తప్పదు : మాజీ మంత్రి

- చాగలమర్రిలో వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు

ప్రజాశక్తి - చాగలమర్రి : రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనకు పతనం తప్పదని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తెలిపారు. ఆదివారం చాగలమర్రిలోని ముత్యాలపాడు బస్టాండ్ సమీపంలోని 2వ వార్డులో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ భాష ఆధ్వర్యంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ నాయుడుల సమక్షంలో ముల్లా అజిముద్దీన్, సుల్తాన్, ఈదుల మల్లికార్జున్ రెడ్డిలతో పాటు మరో 25 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. వీరందరికీ మాజీ మంత్రి టిడిపి కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో భూమా కుటుంబంపై నమ్మకం ఉండి వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నారన్నారు. నియోజవర్గంలో టిడిపి బలం రోజు రోజుకు పుంజుకుంటుందన్నారు. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ వారికి సమచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీ మారి కోవర్టులుగా పనిచేసే వారిని దగ్గరకు కూడా రానివ్వమని తెలిపారు. వైసిపి వాళ్లు ఎమ్మెల్యేగా పనికి రావడం లేదని, గూండాలుగా రాజ్యమేలుతున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సర్పంచులు, వార్డు సభ్యులు టిడిపిలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమి మాబు షరీఫ్, గుత్తి నర్సింహులు, ముల్లా అజీమ్, గఫార్, నూర్ భాషా, నాగరాజు, జట్టి నాగరాజు, బషీర్, వెంకటయ్య, నాగూర్, కరిముల్లా, అబ్దుల్లా, రఫీ దిన్ షాబా తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ


స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేస్తున్న దృశ్యం

కొత్తూరులో అనంతపురం జిల్లా జడ్జి

ప్రజాశక్తి - పాణ్యం : ప్రముఖ శైవక్షేత్రం కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని అనంతపురం జిల్లా జడ్జి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. అంతకుముందు వారికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారితో స్వామి వారికి అభిషేకాలు, పూజలు చేయించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామకృష్ణ, దేవస్థాన సిబ్బంది సుబ్బారెడ్డి, అర్చకులు నారాయణ స్వామి, సురేష్ శర్మ, మహానంది దేవస్థానం అధికారి వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే నేడు స్వామి సన్నిధిలో టెంకాయల విక్రయం కోసం వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఇఒ తెలిపారు. ఒక సంవత్సర కాలానికి టెంకాయలు అమ్ముకోనుటకు లక్ష రూపాయలు దరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. హెచ్చు పాటదారుడు వేలం పూర్తి అయిన వెంటనే మొత్తం డబ్బు చెల్లించాలని సూచించారు.

మెగా డిఎస్‌సి విడుదల చేయాలి

- తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పస్పిల్ మున్నా

ప్రజాశక్తి - ఆత్మకూరు : ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలో భాగంగా మెగా డిఎస్సి విడుదల చేయాలని తెలుగుయువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పస్పిల్ మున్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 120 ఉర్దూ ఎస్‌జిటి పోస్టులు ఖాళీగా ఉన్నా విద్యాశాఖ నిర్లక్ష్య వైఖరి, వారి తప్పిదం వల్ల అవి ఖాళీలలో చూపకపోవడం దారుణమన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాక్లాగ్ పోస్టులను డి రిజర్వ్ చేసి ఎస్‌జిటి పోస్టులు ఇచ్చారని గుర్తు చేశారు. మైనారిటీ ప్రభుత్వమని చెప్పుకునే వైసిపి మైనారిటీ నిరుద్యోగ యువతను దగా చేసిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తప్పకుండా ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని నిరుద్యోగులను కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత ఆత్మకూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, ఫణీంద్ర యాదవ్, సురేష్, అశోక్ పాల్గొన్నారు.

వైసిపిని సాగనంపితేనే రాష్ట్ర అభివృద్ధి : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె : వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నందవరం గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ ప్రజావేదిక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు నవరత్నాలని చెప్పి ఓట్లు దండుకొని గెలిచాక నవమోసాలు చేసిందని విమర్శించారు. చెల్లికి న్యాయం చేయలేని వారు, ఇక ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రెండు నెలల పాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేసి ఈ అసమర్థ ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పీవీ కుమార్ రెడ్డి, నాయకులు సూర్య నారాయణ రెడ్డి, లక్ష్మి రెడ్డి, రమణ రెడ్డి, బోయ వెంగన్న, చింతామను వలి, నడిపన్న గారి రామ్మోహన్, బాల వెంకటేశ్వర్లు, నడిపి జంబులయ్య, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

- లయన్స్ క్లబ్ గవర్నర్ నాగేశ్వరరావు యాదవ్
- వికలాంగులకు కుట్టు మిషన్లు, వినికిడి యంత్రాలు, చక్రాల కుర్చీలు పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల లయన్స్ క్లబ్ గత ఐదు దశాబ్దాలకు పైగా ప్రజలకు అందిస్తున్న విస్తృత సేవలు ప్రశంసనీయమని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ నాగేశ్వరరావు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పీవీ సుధాకర్ రెడ్డి, కార్యదర్శి సోమేశుల నాగరాజు, కోశాధికారి మామిళ్ల నాగరాజుల నిర్వహణలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవికృష్ణ, వికలాంగుల సంక్షేమ సంఘం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎంవిపి.రమణయ్య పర్యవేక్షణలో పట్టణంలో రూ. లక్షల్తో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. వికలాంగులకు కుట్టు మిషన్లు, వినికిడి యంత్రాలు, చక్రాల కుర్చీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తామన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు భవనాసి నాగ మహేష్, రావుస్ విద్యా సంస్థల అధినేత అప్పారావు, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి, కుంచం మహేశ్వర్ రెడ్డి, తోట శ్రీనివాస్, చింతమాని లాలి స్వామి, పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు, రవి ప్రకాష్, గోళ్ళ సుదర్శనం, రామన్న, సుధాకర్ రావు, వెంకటేశ్వర్లు, తాతిరెడ్డి భాస్కర్ రెడ్డిల సౌజన్యంతో 15 మోటార్‌తో పనిచేసే కుట్టు మిషన్లు, బేకర్స్ పార్క్ అధినేత సవ్వా మనోహర్ రెడ్డి, దంత వైద్యులు డాక్టర్ రాజీవ్, బాల అకాడమీ అధినేత రవీంద్రనాథ్, ఎలుకూరు సురేష్, ఇమ్మడి వెంకట రామకృష్ణుడు, కూర ప్రసాద్, మల్లికార్జున, రఘు రమేష్, యాతం చంద్రమౌళీశ్వర రెడ్డిల ఆర్థిక సహకారంతో చక్రాల కుర్చీలు 9, బవిరిశెట్టి శ్రీకాంత్, రాయసం బాబురావు, మామిళ్ల నాగరాజు, వీరాంజనేయులు, దస్తగిరి, కమ్మరి సురేష్‌సుధీర్ కుమార్ రెడ్డి, అప్పారావుల విరాళంతో ఎనిమిది మంది బధిరులకు వినికిడి యంత్రాలు, లగిశెట్టి విజయ్ కుమార్, శ్రీనివాస ఆప్టికల్స్ అధినేత కసెట్టి వేణుమాధవ్, నంద్యాల పట్టణ బిజెపి అధ్యక్షుడు కసెట్టి చంద్రశేఖర్, వెంకప్ప మెడికల్ స్టోర్స్ అధినేత శిరిగిరి రమేష్, మల్లికార్జున రెడ్డి, నిజాముద్దీన్, రత్నకుమార్, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ రొద్దా సుంకయ్య సహకారంతో 20 జతల చంక కర్రలు వికలాంగులకు అందజేశారు. ఇద్దరు పేద విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున రాహుల్ ప్రింటర్స్ అధినేత చంద్ర మౌళీశ్వర రెడ్డి, యూసుఫ్‌లు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంఎవి సహకారంతో వికలాంగులకు హెల్త్ కార్డులు, లయన్స్ జోన్ చైర్మన్ శ్రీరామ డిజిటల్స్ అధినేత చందా చంద్రమోహన్ సౌజన్యంతో 15 మందికి నెలవారి మందులు అందజేశారు. స్థానిక స్నేహ వృద్ధాశ్రమానికి లయన్స్ యువజన విభాగం సభ్యులు కూర ప్రసాద్, రాజ్ భవన్, వంశధారి భరత్, కిషోర్, సుహాస్ రాఘవ, పవన్, రాఘవ, డాక్టర్ శ్రవణ్ కుమార్, సందీప్, సుజిత్ రాఘవ, బొగ్గరపు పవన్‌ల సౌజన్యంతో 100 కేజీల కంది బేడలు అందజేశారు. స్నేహ విద్యాశ్రమంలో స్వామి రెడ్డి, ఉపేంద్ర రెడ్డి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. నంద్యాల శివార్లలో పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ స్వాగత బోర్డ్‌ను నాగేశ్వరరావు యాదవ్ ఆవిష్కరించారు. మహానంది రోడ్డులో ఉన్న ఎయిం వర్ సేవ బాలికల ఛాత్రాలయంలో ఉన్న 50 మంది బాలికలకు కాస్మెటిక్స్ కిట్లు, పెన్నులు, పెన్సులు తదితర వస్తువుల పాఠశాల కిట్లు మేజర్ డాక్టర్ బచ్చు సంతోష్ సౌజన్యంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర లయన్స్ సంస్థల మాజీ చైర్మన్ ఎవిఆర్ ప్రసాద్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ రామరాజు, సభ్యులు, దాతలు పాల్గొన్నారు.


వికలాంగులకు కుట్టు మిషన్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అసత్య కథనాలను పట్టించుకోవద్దు

- టిడిపి నంద్యాల ఇన్‌ఛార్జి ఎన్‌ఎండి.ఫరూక్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కరపత్రం వంటి వైసిపికి చెందిన దినపత్రికలో వచ్చిన అసత్య కథనాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని టిడిపి నంద్యాల ఇన్‌ఛార్జి ఎన్‌ఎండి.ఫరూక్ పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. ఓ ప్రధాన దినపత్రికలో నంద్యాల టిడిపి ఇంచార్జి ఫరూక్ ఎన్నికల్లో పోటీ చెయ్యడానికి సంసిద్ధంగా లేరని ఆదివారం వచ్చిన కథనాన్ని మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీవ్రంగా ఖండించారు. నంద్యాలలోని టిడిపి అసెంబ్లీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై అసత్య కథనాలు ప్రచారం చేస్తున్న వారి వెనక స్థానిక వైసిపి ఎమ్మెల్యే, ఆయన తండ్రి ఉన్నారని ఆరోపించారు. నంద్యాల పట్టణంలో షాదిఖానా, మసీదుల అభివృద్ధికి తన హయాంలో రూ. 50 లక్షల నిధులు మంజూరు చేయించానని, 'నువ్వు మగాడివి అయితే.. మీసం ఉంటె.. మీ సిఎంతో చెప్పి నిధులు విడుదల చేయించి జీవో తీసుకురావాలి' అంటూ వైసిపి ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్ రెడ్డికి సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తాను ఎమ్మెల్యే అయిన వెంటనే ఆక్రమణకు గురైన రెండున్నర ఎకరాలలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ బలమైన మైనార్టీ నాయకుడు అయినందుకే ఎన్ఎండి ఫరూక్‌పైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. శిల్పా కుటుంబానికి వైసిపిలో టికెట్ లేదనే ప్రచారం జరుగుతుందని, మైనార్టీలు నౌమన్, ఎమ్మెల్సీ ఇసాక్ పేర్లు వినపడుతున్నాయని చెప్పారు. శిల్పాపైన గోకుల్ కృష్ణా రెడ్డి చేసిన ఆరోపణలపైన స్పందించాలని, పార్టీలో వస్తున్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవడానికి మైండ్ గేమ్ రాజకీయాలు శిల్పా కుటుంబం చేస్తుందని ఆరోపించారు. సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎన్‌ఎండి ఫరూక్, పక్కన జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్


బాబుల్ రెడ్డిని సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి - బేతంచెర్ల : ప్రస్తుత సమాజానికి సేవలు చేయడం ద్వారానే మంచి గుర్తింపు వస్తుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు కందగడ్డల మోహన్రావు, గురువయ్యలు అన్నారు. ఆదివారం బేతంచర్ల పట్టణంలోని అమ్మవారి శాలలో ఎపి రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబు రెడ్డిని ఆర్యవైశ్య సంఘం, వాసవి మహిళా మండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబుల్ రెడ్డి రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారి, సమస్యలు పరిష్కరించడంలో తన వంతు సహకారం అందిస్తారని అన్నారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు జయచంద్రయ్య, మద్దిలేటి స్వామి ,శేష పని, శేష్మోహన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్ర స్వామి ఆలయ వార్షికోత్సవం

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణం బైరుమల్ వీధిలో ఉన్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం 21వ వార్షికోత్సవాన్ని ఆలయ పురోహితులు సాంబయ్య స్వామి ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు.

కెపి తండాలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - చాగలమర్రి : చాగలమర్రి మండలంలోని కెపి తండా గ్రామంలో విజయచంద్ర ఫెయిత్ ఫౌండేషన్, గుడ్‌షపర్డ్ గాస్పెల్ చర్చి అధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చాగలమర్రి పట్టణంలోని క్రిస్టియన్ ఫెలోషిప్ వైద్యశాల వారి సహకారంతో వైద్యులు ప్రకాష్, ఇమ్మానియేల్, జార్జ్, అనిత్రారాజమెన్లు గ్రామంలో 100 మంది గిరిజనులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఫాదర్ విజయ్ చంద్ర, అడ్వకేట్ మోహన్ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లా సీనియర్ మహిళ, పురుషుల హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక ఆదివారం ఎస్పీజీ క్రీడా మైదానంలో జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు రాజ్ కుమార్ రెడ్డి, మహబూబ్ బాషా, సుధాకర్‌లు మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లా జట్లు ప్రతిభ కనబరిచి గెలుపునకు కృషి చేయాలన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ఎంపిక పోటీలు నిర్వహించారు.



కార్యక్రమంలో సుబ్బరాయుడు, ఫిజికల్ డైరెక్టర్ షేక్షావలి, భాష తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి హ్యాండ్ బాల్ మహిళల జట్టుకు శిక్షణ శిబిరం

జిల్లా సీనియర్ హ్యాండ్ బాల్ మహిళల జట్టుకు శిక్షణ శిబిరాన్ని ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు రుద్రవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ శిక్షణ శిబిరాన్ని జిల్లా పరిషత్ ఫిజికల్ డైరెక్టర్ ఎం షేక్షావలి శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ శిబిరానికి వసతి, మైదానాన్ని ఇచ్చిన పాఠశాల హెచ్‌ఎం జెవి సుబ్బరాయుడుకు అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ అనంతరం జిల్లా మహిళల జట్టు ఈ నెల 23, 24 తేదీల్లో నంద్యాల్లోని డాక్టర్ రామలింగారెడ్డి డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగే 52వ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.


అభివాదం చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

టిడిపి, జనసేన పొత్తుతో జగన్ పని ఖతం

- వైనాట్ 175 కాదు.. వైసిపికి వచ్చేవి 17 సీట్లే : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి, జనసేన పొత్తుతో జగన్ పని ఖతమని, వైనాట్ 175 కాదు వైసిపీకి వచ్చేవి 17 సీట్లే అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని కోవెలకుంట్ల పట్టణంలో జనసేన నియోజకవర్గ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, జనసేన నాయకులు చింత సురేష్ బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో ఎపి రాజధాని లేని దిక్కులేని రాష్ట్రం అయిందన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీలు ఎప్పుడైతే కలిశాయో అప్పుడే వైసిపి పని అయిపోయిందన్నారు. వైసిపి నాయకులకు నిద్రలేని రాత్రులు మొదలయ్యాయనిఎద్దేవా చేశారు. టిడిపి, జనసేన బలం నిరూపించుకున్నప్పుడే వైసిపికి జవాబు చెప్పినట్టు అవుతుందన్నారు. బనగానపల్లె నియోజకవర్గ జనసేన నాయకులు తనకు కుటుంబ సభ్యులాంటి వారని, వారితో అనుబంధం ఎప్పటి నుంచో ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, మండల అధ్యక్షులు అమడాల మద్దిలేటి, నాయకులు కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, డాక్టర్ పేర శ్రీధర్ రెడ్డి, మురళి రాజశేఖర్, లాయర్ నాగేంద్ర రెడ్డి, జనసేన నాయకులు భాస్కర్, గుర్రప్ప, నాగ ప్రసాద్, సురేష్ బాబు, జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరేస్తాం : మాజీ మంత్రి

- మాజీ మంత్రిని కలిసిన కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగరవేస్తామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలో రెండవ రోజు ప్రచారంలో భాగంగా ఆదివారం వాల్మీకి బజారు వీధిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆమె టిడిపి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో రాక్షస పాలన నడుస్తుందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్తారన్నారు. కాగా నంద్యాల పార్లమెంటు టిడిపి సీటును ఆశిస్తున్న కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి ఆదివారం మాజీ మంత్రి భూమా అఖిలప్రియను ఆళ్లగడ్డలో కలిశారు. ఈ సందర్భంగా అఖిల ప్రియతో కలిసి కొద్దిసేపు ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్ బాషా, బండారు శివ యాదవ్, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


మాజీ మంత్రి భూమా అఖిలప్రియను కలిసిన కెవి సుబ్బారెడ్డి

వెదురు రవాణా అనుమతుల్లో జాప్యం

- అధికారులు ఆలస్యంతో కలప డిపోలో ఎండిపోతున్న వెదుర్లు - నష్టపోతున్న కాంట్రాక్టర్లు

ప్రజాశక్తి - రుద్రవరం

వెదురు వేలంపాటలు ముగిసిన తర్వాత వాటిని ఇతర ప్రాంతాలకు కాంట్రాక్టర్లు రవాణా చేసుకునేందుకు ఫారెస్ట్ శాఖ ఉన్నత అధికారుల నుంచి అనుమతులు ఇవ్వడంలో జాప్యం వహిస్తున్నారు. దీంతో వేలంలో దక్కించుకున్న వెదుర్లు కలప డిపోలో ఎండకు ఎండి నాణ్యత తగ్గిపోతోంది. ఫారెస్ట్ ఉన్నత అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో బయట ప్రాంతాలకు వెదురును తరలించుకోలేక పోతున్నారు. వెదుర్లు ఎండిపోతుండడంతో నష్టపోవాల్సి వస్తుందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రుద్రవరంలోని కలప డిపోలో ప్రతి నెలా 5, 21వ తేదీలలో కలప, వెదురు వేలం పాటలను ఉన్నతాధికారుల సమక్షంలో నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీన 6 లాట్ల రెండవ, మూడవ రకం వెదుర్లకు వేలం పాటలు నిర్వహించారు. వేలంపాట దక్కించుకున్న కాంట్రాక్టర్లు నిర్ణీత సొమ్మును ముందుగా అధికారులకు చెల్లించారు. అయితే వేలంపాట ప్రక్రియ పూర్తి కాగానే మూడు, నాలుగు రోజుల్లో ట్రాన్స్‌ఫోర్ట్‌కు సంబంధించి ఉన్నత అధికారులు అనుమతి ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికి 10 రోజులు దాటినా ఫారెస్ట్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి రాలేదు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్లు లబోదిబో మంటున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి వెదురు కాంట్రాక్టర్లుగా ఉంటున్నామని, ఇంత ఆలస్యం ఎప్పుడూ జరగలేదని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు వెదురు రవాణాకు అనుమతి ఇవ్వకపోవడంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని, ఎంతో మంది కూలీలు తమ రోజువారి కూలిని నష్టపోవాల్సి వస్తుందని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ ఉన్నత అధికారులు స్పందించి వెంటనే వెదురు రవాణాకు అనుమతి ఇవ్వాలని కాంట్రాక్టర్లు కోరుతున్నారు.


ఎండిపోతున్న వెదుర్లు


సిద్ధం కార్యక్రమానికి తరలి వెళ్తున్న నాయకులు

'సిద్ధం'కు తరలి వెళ్లిన నాయకులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం జరిగిన సిద్ధం బహిరంగ సభ కార్యక్రమానికి పగిడ్యాల మండలం నుంచి వైసిపి నాయకులు ఉదయం అత్యధిక సంఖ్యలో తరలివెళ్లారు. మాజీ జెడ్పిటిసి, వైసిపి మండల అధ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పుల్యాల నాగిరెడ్డి మాట్లాడారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పిలుపుమేరకు సిద్ధం కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పెరుమాళ్ళ శేషన్న, పల్లె సత్యనారాయణ రెడ్డి, బుసిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

ప్రజాశక్తి - చాగలమర్రి : చాగలమర్రి మండలం మూడురాళ్ళపల్లె గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు వేద పండితులు కైప నరసింహ శాస్త్రి బృందం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు, కలశ స్థాపన, ప్రాణ ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను చేపట్టారు. విఘ్నేశ్వర, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, సాయిబాబా, వీరభద్ర స్వామి, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకల్లో టిడిపి నియోజకవర్గ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వేదపండితులు ఆయనను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ప్రతిష్ట వేడుక వేడుకల్లో దువ్వూరు మండలం చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన అయోధ్య రామయ్య మహిళా కోలాట బృందం సభ్యులు కోలాటం నిర్వహించారు. గురువులు రామచంద్రుడు, నాగార్జున, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అటవీ అధికారులపై సస్పెండ్‌ను ఎత్తి వేయాలి

- జై భీమ్ జై భారత్ కమిటీ

ప్రజాశక్తి - ఆత్మకూరు : అటవీశాఖలో పని చేసే ఇద్దరు అధికారులను ఇటీవల అన్యాయంగా సస్పెండ్ చేశారని, వెంటనే సస్పెండ్‌ను ఎత్తి వేయాలని జై భీమ్ జై భారత్ కమిటీ నాయకులు కేశాలు, జవహర్ నాయక్, నాగేంద్ర, ఎలీషా అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కుల దైవం కార్యక్రమాన్ని నిర్వహించడంలో చెంచు గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు ప్రత్యేకంగా ఉంటాయని, అందులో భాగంగా వెలుగోడు మండలం అబ్బిరాజు కుంట ఫారెస్ట్ రేంజ్ బీట్ ఆఫీసర్ ఈదన్న, సెక్షన్ ఆఫీసర్ జయరాజు మద్యం సేవించి నృత్యాలు చేశారన్నారు. దానివల్ల అడవికి ఎటువంటి నష్టం జరగలేదని, ఇతరుల సాంప్రదాయాలను గౌరవించాలన్నారు. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి వెంటనే వారిపై సస్పెండ్‌ను ఎత్తివేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగస్వామి నాయక్, రమేష్ నాయక్, ప్రశాంత్, దాసు, సురేష్, రమేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

వైసిపి నియంత పాలనకు స్వస్తి పలకాలి

- డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - బేతంచర్ల

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నియంత పాలనకు ప్రజలు స్వస్తి పలికి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం బేతంచెర్ల పట్టణంలో పట్టణ కార్యదర్శి షేక్షావల్లి చౌదరి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు విశ్వసనీయతకు, నియంతకు మధ్య జరుగుతున్నాయని చెప్పారు. ప్రజలలోనుంచి పుట్టిన పార్టీ టిడిపి అన్నారు. సైకో జగన్‌ను చిత్తుచిత్తుగా ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, నియోజకవర్గ గౌరవ సలహాదారుడు తిరుమలేష్ చౌదరి, పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, బుగ్గనపల్లి రమేష్, రాష్ట్ర ముస్లిం నాయకులు జాకిరుల్ల బేగ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, రాష్ట్ర క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబిన్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ఎర్రమల నాయుడు, మాదినేని నారాయణస్వామి, టిడిపి కౌన్సిలర్స్ రామాంజనేయులు, రాంగోపాల్, రామ్మూర్తి, నంద్యాల మధు, మండల ఉపాధ్యక్షుడు నిజాంగారి రామనాథం, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చంద్ర, పట్టణ బిసి సెల్ అధ్యక్షుడు టైలర్ రాముడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాముడు, మల్లిపెద్ది నాగేశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధు లోకేశ్వర్ రెడ్డి, జీవన్ చౌదరి, అంజాద్, దూదేకుల దస్తగిరి, రాధాకృష్ణ, వెంకటేశ్వర గౌడ్, పూల మద్దిలేటి, ఆవుల రామకృష్ణ, జగదీష్, కానాల అంజి తదితరులు పాల్గొన్నారు.


బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ఇది షాదీఖానా కాదు.. కమ్యూనిటీ హాల్

- కోవెలకుంట్ల ముస్లింలను మోసగించిన ఎమ్మెల్యే : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

కోవెలకుంట్లలో షాదీఖానా కట్టిస్తా అంటూ ముస్లిముల స్థలం తీసుకుని అక్కడ కమ్యూనిటీ హాల్ కట్టించి ముస్లింలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దగా చేశారని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం నియోజకవర్గంలోని కోవెలకుంట్ల ముదిగేడు రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్‌ను మాజీ ఎమ్మెల్యే సందర్శించారు. కమ్యూనిటీ హాల్ దగ్గర మాజీ ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 14న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోవెలకుంట్ల పట్టణానికి దాదాపు మూడు కిలోమీటర్ల దూరాన షాదీ ఖానా పేరు చెప్పి కమ్యూనిటీ హాల్ నిర్మించి, భూమి పూజ రోజున ముస్లిం మత పెద్దలను తీసుకొచ్చి మోసగించారని ఆరోపించారు. మీ పేపర్‌లో పైన హెడ్డింగ్‌లో కోటి ఇరవై లక్షలతో షాదిఖానా ప్రారంభోత్సవం, కింద కమ్యూనిటీ హాల్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అని రాయిస్తూ మైనారిటీలను దగా చేశారని తెలిపారు. ఓట్ల కోసం రాజకీయాలు చేయడం తగదన్నారు. ఇది షాదీఖానా అంటారా అని ప్రశ్నించారు. వధూవరులు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేకంగా గదులకు, బాత్రూమ్స్‌కు కనీసం పైకప్పు కూడా లేదని, వంటశాలలు లేవని, చాలా పనులు పెండింగ్‌లో ఉన్నా ఎన్నికల కోడ్ వస్తుందనే కారణంతో పేరు కోసం హడావుడిగా కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారని విమర్శించారు. తక్షణమే షాదీఖానా పేరుతో కమ్యూనిటీ హాల్‌ను కట్టించిన ఎమ్మెల్యే ముస్లిములకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే కోవెలకుంట్ల పట్టణ నడిబొడ్డులో 6 నెలల్లో ముస్లింల కోసం అన్ని వసతులతో షాదీఖానాను నిర్మిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లింలు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్‌లో చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి